# సొంతసేద్యం

పత్రిక మడత విప్పి పైనుంచి క్రిందికి పారజూశాడు మాధవయ్య. ఏదో విషయం అతని దృష్టిని తీవ్రంగా ఆకర్షించగా ఆతురతతో చూడసాగాడు. నాలుగైదు లైనులు చదివాడో లేదో అతని తలలో వక భయంకరమైన అనుమానం ప్రవేశించింది. దాంతో అతని గుండె దడదడ కొట్టుకోనగా — చేతులు వణకసాగినై. కాళ్లుకూడా తేలిపోతున్నవేమో — నడివీధిలో కూలబడాల్సి వస్తుందని అతనికి భయమేసింది. కూర్చునేందుకు అనువైన చోటుకోసం చుట్టు కలియజూశాడు. వెనుకనించి వకరిద్దరు మెడలు చాచి — పత్రికవైపు తదేక దీక్షతో చూస్తూ వుండటం — యింకా కొంతమంది తనవైపుకే కదిలి రావటం చూసి — పత్రికేగనక తన దగ్గరుంటే — తాను చుట్టు ముట్టివేయబడగల ప్రమాదం గలదని భీతిల్లి, మాధవయ్య పత్రిక మడవటానికి పూనుకున్నాడు. దానికోరకే కాచుకోనియున్న పోస్టు మనిషి పత్రిక వక మడత పడగానే — మాధవయ్య చేతిలోంచి చివ్వునలాక్కొని — జాగ్రత్తగా మడిచి — దాని అడ్రసున్న రేపరులో దూర్చి — ఆ పత్రికకోసం చేతులు జాచిన ప్రముఖుల కందకుండా జారిపొయ్యాడు. ఇంతలో పశువులమంద వీధిలో దుమ్ము భయంకరంగా లేపుతూ రాగా మాధవయ్యతోపాటు అతనిచుట్టూ జేరిన జనం — వీధి ప్రక్కలకుపోయి గోడలకానుకోని — సాగిపోయే పశువులను చూడసాగారు. ఆపశువుల వెనక పేడతట్టలతో బయలుదేరిన ముసలీ ముతకా స్త్రీలు — నలుగురైదుగురు దిసమొలలతో వున్న పిల్లలు — వకరినొకరు తిట్టుకుంటూ కేకలు వేస్తూ — పేడకోసం పశువుల్లో జొరబడి — కోలాహలం జేస్తున్నారు. మాధవయ్య యివేమీ చూచే స్థితిలో లేడు. పశువులటు మిగలగానే — అనుమానంతో పీకే గుండెలను అదుపులో పెట్టుకోటానికి వ్యర్థ ప్రయత్నం చేస్తూ యింటిదారిపట్టాడు. వీధిలో ఎవరో పలకరించగా వినబడనట్టు నటించి నడక వేగం జేశాడు.

ఇంట్లో అడుగుబెడుతూనే — 'ఏమేయ్' అంటూ వకపోలికేక పెట్టి — నులకమంచం వాల్చి — వుక్కపోస్తోందేమో వాకిలి కెదురుగుండాలాక్కొని కూలబడ్డాడు. వంటింట్లో పనిజేసుకుంటున్న అతనిభార్య ఆకేకతో కలవరపడి, చేస్తున్న పనివదిలేసి — "ఏమిటా పెడబొబ్బలు — ఎందుకూ —" అంటూ వాకిట్లోకి వచ్చేశింది.

'ఎందుకో అయితే యీలా ముచ్చెమటలు పోయగా — దడదడ కొట్టుకొనే గుండెలతో యింటి కెందుకొస్తాను —'

'మీ సంగతి ఎవరికి తెలియదు గనుక — దేనికైనా యీలాగే నానా హంగామా చేస్తుంటారు —'

'అంతేలే — కొంపలో వున్న దానికి నీకేం తెలుస్తుంది. పత్రికలో వున్న ఆ విషయం నీకూ తెలిస్తే —'

'ఏమిటో ఆ బ్రహ్మాండమైన విషయం — మీరు చెప్పినాకూడా తెలియదా యేం —'

'ఏదో మనల్ని వుద్ధరిస్తారని నానా యాతనలు పడి రాత్రింబగళ్లు వారితో వూరేగిందానికి — భేష్ మంచి పనే చేయబోతున్నారు —'

'ఎవరండి — ఏమిటిదంతా — త్వరగా కానీండి. నాకు పొయికాడ తీరని పనుంది —'

'ఇంకా ఎవరు. ధర్మపాలకులమని చెప్పుకుంటూ —'

'అబ్బా! మీ ధోరణి మీదే గాని — అక్కడ పొయిమీద కూర మాడిపోతుంది.'

'నన్ను చెప్పనిస్తేనా — అడుగడుక్కీ అడ్డుపడుతుంటివి.'

'అసలు విషయం చెప్పకుండా — ఏదేదో చెప్పుకపోతుంటే — అక్కడ కూర మాడుతుందేమోనని నా భయం —'

'కూర మాడేది వక లెఖ్ఖటే — రేపు మనం మాడబోతున్నాం.'

'సరే యిక అయినట్టే — మీకెంతైనా పుణ్యముంటుంది — చెప్పదలుచుకొన్న దేదో కాస్త త్వరగా చెప్పండి — అక్కడ పొయికాడ పనుందో అని మొత్తుకుంటుంటే —'

'ఇక ఆ పొయ్యిదగ్గరకు పోయే పని కూడా వుండదులే — ఏముంటె పోతావ్ —'

'ఏమిటబ్బా! యీ జాతర — పిల్లలు బడి నుండి వచ్చే వేళైంది. వూరికే దగ్గుతుంటె వాళ్లకు చద్దన్నం పెట్టకుండా యిన్ని కాఫీనీళ్లిచ్చి బడికి పంపాను యిప్పుడు వాళ్లొచ్చి తిండి పెట్టమని నా యెదాన పడతారు. మీకేం పనా పాటా — ఏదో వకటి యిట్టనే తలా తోకా లేకుండా మాట్లాడుతూ వుంటారు —' అని విసుగ్గా అంటూ తొలిశమ్మ వంటింట్లోకిపోయింది. మాధవయ్యకూడా మంచంమీదనుంచి లేచి వంటింటివాకిలివరకూ వెళ్ళి —

"అది గాదే — కాలంమార్పుకు చెప్తున్నా — చివరికి పెద్దవాళ్ళిదో యింత సంపాదించి యిచ్చిపోయినా దాన్ని అనుభవించేదానికి కూడా వీల్లేకుండా ఎన్నో ప్రతిబంధకాలు రాబోతున్నై —'

"మీ కూరికే ఏవో వకటి విధివిరామం లేకుండా వస్తూవుంటయి. మనకుండే వేల యెకరాలు లాక్కునిపోతారా! పత్రికలో ఏవో వకటి చూడటం — నానా హైరానా పడటం — మీకీమధ్య యిదో పిచ్చి పట్టుకుంది. చీట్లాట పిచ్చి కాస్త తగ్గగానే పత్రికలపిచ్చి పట్టింది. ఏదో వ్రాసుకోటమే గాని అవి జరిగి యేడుస్తవటండీ. మీ కొక్క దండం పెడతాను. యిబకా పత్రికలజోలికి పోబాకండి —"

దేశంలో బ్రహ్మాండమైన మార్పులు రాబోతయ్యనే నమ్మకం మాధవయ్య కెందువల్లనో యీమధ్య యేర్పడింది. తొలిశమ్మ ఆ విధంగా మాట్లాడటం అతనికి కష్టం కలిగించింది.

"ఎంత చులకనగావుంటే నీకు —" అతి సీరియస్‌గా అన్నాడు.

'మీకుండే ఆ మూడుంముప్పాతిక ఎకరాలే పొద్దున్నే లాగేస్తారంటారు.'

'పొలం లాక్కుంటారని ఎవరన్నారు. అంతకన్న ఘోరం సంభవిస్తుంటే.'

'ఏమిటో — అది.'

'మక్తాలు తగ్గించివేస్తారట — పంటలో నాల్గోవంతో అయిదోవంతో చేస్తారట.'

'ఆ. మరీ అంత అన్యాయమటండి' అయినా వాళ్ళేదో అంటూవుంటారు'

"చేనిచ్చిందిగాక సాగుబడికి పెట్టుబడి కూడా పెట్టమంటావా?"

నొక్కటి చేసినపాపాన పోవటంలేదు. ఇది మాత్రం చేస్తారనటానికి దాఖలాయేముంది.'

'ప్లానింగు కమీషను చేయబోతుంటే— దాఖలా యేముందంటావ్."

"చేయబోయేది — చేసిందాకా నమ్మకం లేదులెండి.'

'నీ కథోపత్రి. మొన్న పంజాబువారు ఆర్డినెన్సు జారీ చేశారా లేదా — యిదిమాత్రం రాదనటానికి నమ్మకమేముంది.'

'పన్యోని ఎకరాలుండేవా రుండెగా — మనకే వచ్చిపడ్డటుండె పేపద. ఎవరన్నా వింటె నవ్వుపోతారు. మెదలకుండా వుండండి'

'నీ మొహంకాదూ — యిక సొంతంగా కృషిచేసి ఏదో మన తిండిటాలు మనం పడితే తప్ప యితరులమీద ఆధారపడ్డామా అంటే క్లోజ్ — రోజూ అట్లా వస్తున్నవి.'

'మీరు చేసేకృషి — చేసినా బాగ చేస్తారు.'

'చేసేవారంతా అసహాయశూరులన్న మాట.'

'చేయండి — చేయండి. వద్దన్న దెవరు. బిల్లేదో వస్తుందని దానివల్ల సొంతసేద్యం పెడుతున్నానని మాత్రం ఎక్కడా చెప్ప బోకండి. నవ్వులాటపేరం అవుతుంది.'

'ఎందుకని—'

'అందరూ నవ్వుతారు. దేశంలో ఇంత నుండి పొలాలు మక్తాకు యిచ్చేవాళ్లుండగా మన చేతను నేలకు అపాయంవచ్చి పడు తున్నదీ అంటె యెవరైనా, నవ్వరటండి-'

'నీ మొహంకాదూ — అదే గనుక వస్తే బ్రతికే వుపాయమేమిటా అని నేను అదిరి చస్తుంటె — నవ్వులాటట-'

'అప్పటి కేదో జరుగుబాటు వొరుకు తుంది. లేకపోతే సొంతసేద్యం పెట్టు కుందాం-'

'ఏమైనా వచ్చేయేడునుంచి మనమే చేసుకోవాల్సి వుంటుంది.'

"ముందుమాట కిందవరో — మీదవరో. అప్పటికి చూసుకోవచ్చు.'

'కొడి కున్న పోతులు చాలు — వాటు గొకరాలేగా—"

# కాంబోడియా మొదటిరాజు కౌండిన్యుడు

చీనా భాషలో వ్రాయబడి నటువంటి అతి ప్రాచీనమైన చరిత్ర గ్రంధమొకటి కలదు - ఈ గ్రంధము పేరు "మా-టు-ఆన్-లిన్" దానిలో యీ క్రింది విషయములు వ్రాయబడెను-

భారతదేశ నివాసియైనటువంటి కౌండిన్యుడు అనే బ్రాహ్మణుడు ఉండే వాడు. "నీవు ఫూనాన్ (అనగా కాంభోజ రాజ్యము) పాలించవలయును" అని అతనికి ఆకాశవాణి చెప్పినట్లుగా వినిపించెను-అప్పుడతడు భారత దేశము యొక్క తూర్పు ప్రాంతమునుండి బయలుదేరి దక్షిణముగా వెళ్లెను - పాన్ పాన్ దేశమునకు చేరెను- ఇది మలయాద్వీపములోని ఉత్తర భాగములో ఉండెను. అప్పుడు ఫూనాన్ దేశము నుండి (అనగా కాంభోజ దేశమునుండి) కొందరు ప్రతినిధులు పాన్ పాన్ దేశమునకు వచ్చి "కౌండిన్యుడు మాకు రాజు" అని ప్రకటించిరి-ఇది క్రీ॥ శ॥ 420 క్రీ॥ శ॥ 450 సం॥ల మధ్య జరిగెను"

ఫెర్గుసన్ గారు 2-9-1882 తేదీగల *The Indian Mirror* (ది-ఇండియన్-మిర్రర్) అను పత్రికలో యీలా వ్రాసిరి:

"అమరావతిలోని దివ్యములైన కట్టడములు ఇప్పుడు శిధిలావస్థలో ఉన్నవి - ఈ కట్టడమునుబట్టి చూడగా కృష్ణా గోదావరీనదీ ముఖ ప్రదేశములనుండి బౌద్ధులు మొదలైనవారు బయలుదేరి సముద్రమును దాటి పెగూ రాజ్యములోను కాంబోడియా రాజ్యములోను కాలక్రమమున జావాద్వీపములోను వలసలు స్థాపించిరని విదితమగుచున్నది"

కాబట్టి కాంభోజ రాజ్యమును స్థాపించిన కౌండిన్యుడు కృష్ణా గోదావరీ నదీ ముఖ ద్వారములనుండి బయలుదేరి బర్మాకు తూర్పుగా వెళ్ళి కాంబోడియా చేరియుండవచ్చును.

# సొంత సేద్యం

'నాలుగుమాత్రం ఎక్కడుంది, పది సెంట్లు తక్కువేగా-దున్నలో - ఎద్దులో ఏవో వొకటి కొందురుగాని - అక్కడ రెండు తొటాకులు పట్టించండి - కొడులతో వేగలేక చస్తున్నా.'

'ఆ దడి అంతా పోయిందే- రెండెక్కడ చాలవి. కేపాక మోపు తొటాకు వేయించి పట్టిస్తాము - రెండు దున్నలూ వందయాభైలోపల రావచ్చు-ఏమంటావు?'

'అప్పుడే ఎత్తుకున్నారూ. మీకేదిపడితే అదే. ఇక్కడ నాపని కొస్త తెమలనీండి - తీరిగ్గా జవాబుచెప్తూ వుంటాను.'

'ఇప్పుడు నీపనికెవరు అడ్డమొచ్చారు-'

'పచ్చికట్టెలు పెడుతున్నా - యిక పొగవస్తుంది'

'పొమ్మనలేక పొగ బెట్టావా-'

తొలిశమ్మ చెప్పినట్టు పొగ వూపిరి తిరగకుండా యిల్లంతా అల్లుకుంది. మాధవయ్య అక్కడనుంచి కదలక తప్పలేదు. ఏదో వూహించుకుంటూ మంచంపై కూలబడి వాకిలిగుండా బయటకుమాడసాగాడు. ఎదురింటి వసారాపై పొగలేచి సుళ్లు తిరుగుతూ పైకి పోతూవుంది. నీళ్ళబిందెలు తీసుకొని పొరుగింటిస్త్రీలు కోనేటికి వెళుతున్నారు. ఇంతలో మాధవయ్యపొలం మక్తాకుచేసే పోలాయ్ వచ్చినిలబడ్డాడు.

'ఏంరా పోలాయ్ ఎక్కడికొచ్చావ్' మాధవయ్య వూహలకు తాత్కాలికంగా ఆటంకం కలిగింది.

'తమకోసమే' నీళ్లు నమిలినట్లు మాట్లాడాడు పోలాయి.

'ఎందుకూ' మాధవయ్య స్వరంలో కటుత్వం కనబడింది.

'నీళ్ళమడవ రేపాస్తది. నారేతకుగింజలు దొరకలేదు. నాయుకైనా దొరకతయ్యేమోనని వూరంతా తిరిగాను. ఎక్కడా గింజ పుట్టలేదు.'

"అయితే నన్నేమి చేయమంటావ్ -" మాధవయ్యలేచి యింట్లోకి పోయి పొగాకు పట్టతో వరండాలోకివచ్చాడు.

'నల్తుం వడ్లు దయబెడితే యీగండం గడసద్ది-"

'నాదగ్గరెక్కడియి. మాకే చాలవ్. యింకెక్కడన్నా చూడు-' పొగాకుపట్ట విప్పి పాయవచ్చే కొడలు ఏరసాగాడు-

'ఎక్కడా దొరక్క నేగదూ - మీదాకొవచ్చింది."

'నన్నేం చేయమంటావ్ - మనకే చాలవు-'

'తమురే యేదో వుపాయం యెతకాల - సేద్యం బెడతిరిగి పోద్ది.'

'నాదగ్గర లేవురా అంటుంటె - నీకిచ్చి మమ్మల్ని అవస్థపడమంటావా! మీకు లేకపోతే కూలోనాలో చేసుకొని పొట్ట పోసుకొంటారు. మాకు అదీ చేతకాదు.'

'అయితే మొగించినట్టేనా - గంపెడాశతో వచ్చాను తమురిదగ్గరకి - బలే యిబ్బందిపడతా -'

'అంత యిబ్బందని తెలిసినోడివి ముందే

జాగ్రత్తపడకూడదు. నీ వ్యవహారమే అంత- ఉన్నప్పుడు జొట్ట పొయి మీద పెట్టుకోటం - తర్వాత పూరిమీదకు బయలు దేరటం'

'మొన్న ముసిల్ది చస్తే - అయిపోయినయి. నేనేమో మొదట జాగ్రత్తపడినోణ్ణే-' మాధవయ్య పారేసిన పొగాకు యీనెలు జాగ్రత్తగా యేరసాగాడు పోలాయి.

"నీజాగర్త నాకు తెలియదూ-'

'యింతకీ నాకేం సెలవిత్తరు—'

'నాదగ్గర దొరకవురా-' చుట్టచుట్టుతూ అన్నాడు.

'డబ్బన్నా చూడండి - ఎక్కడన్నా ఎతలు పడతాను—' పొగాకుయీనెల్ని నోటికి దురుక్కుని అడిగాడు పోలాయి.

'డబ్బు బలే తేలిగ్గా వుంది కదరా— కానీ డబ్బుపుట్టక నానాఅవస్థ పడుతుంటె నీకెక్కడ తెచ్చేది—' వక చుట్ట చుట్టడం పూర్తికాగానే అదివెలిగించి పొగ వదులుతూ మిగతా చుట్టలు చుట్టడం ప్రారంభించాడు మాధవయ్య.

'ఇంత కచ్చితంగా తమురెప్పుడూ శెలవీలేదే. చుట్టూ పైరెక్కిపోద్ది. నారేత యెనకచిక్కిందంటె సవరనూ వుద్దికయ్య.'

'దానికి నన్నేం చేయమంటావ్. చేనిచ్చింది గాక - సాగుబడికి పెట్టుబడీకూడా పెట్టమంటావా?'

'తమురి దయ — అట్టయితే చేను బీడు పెట్టాల్సిందే.'

'బీడే పెట్టు — నాకోసం చేను చేశేట్టుండె నీవూ. ఇంత లేవలేనివాడివి అసలు తీసుకోడ మెందుకు. ఒకే మాట చెప్తున్నా. నలుగురితోపాటు పైరెక్కకపోతే - వకటి రెండు రోజులు చూసి యింకెవడికైనా యిచ్చేస్తాను. నేనా మొహమాటం పెట్టుకొనే మనిషిని కాదు.'

'ఇప్పుడే యియ్యరాదూ — ఆ చేసే మొగాడెవడో చూస్తాను'

'ఎవడూ చెయ్యకపోతే—నేనే తంటాలు పడతాను.'

'దాని కెవురు కాదంటారు. మారాజులా చేయండి. నేనూ కనిపెట్టుకొని పనికివస్తూవుంటా.'

'నీవు దున్నిందానికి యితర కూలీలకు ఎంతీమంటావు-'

'అదో పెద్దమనిషి చెప్పినట్టు పోదాం లెండి—' పొగాకు యీనెల్ని కసిబిసి నములుతూ అన్నాడు పోలాయ్. మాధవయ్య చుట్టలు చుట్టడం ముగించి గుప్పుగుప్పున పొగ వదులుతూ ఏవో వూహాల్లో మునిగిపోయాడు.

ఇంతలో తొలిశమ్మ వచ్చి 'ఏంరా పోలాయ్ నీకూ అయ్యగారికీ ఏదో పొద్దుటి నుంచి తెగలేదే-' అని అడిగింది.

'ఏంలేదమ్మగారూ - నాకేతకు గింజలడిగితే అయ్యగోరు నాదగ్గర లేవంటే లేవని చెపుతుండారు.'

'మనదగ్గ రెక్కడివి-తీరిగ్గా వడ్లడగటాని కొచ్చావూ.'

'సరే — యింకెందుకు. అయ్యగోరుని మీరే చేయండి, నేను మీదగ్గరే కూలిచేసుకొని పొట్టపోసుకుంటాను—అని చెపుతుండాను.'

'అయ్యగారు చేయటమూ- నీకు గూడా తిక్కబట్టిం దేమిరా—'

'ఏమిటమ్మో! అదేం బెమ్మవిద్దెనుకున్నారా—యీయేడు మందలకొచ్చి చేయించుకొంటె — ముందుకు సులబనూచ్చంగా చేయించుకుంటారు.'

'అదేం వుపయోగం లేదురా పోలాయ్- నువ్వే ఎట్టనో తంటాలుపడి వెయ్యి. ఆయన మొడకు మాత్రం చుట్టబాక—'

"నా కెక్కడన్నా గింజలు దొరికే పొగి వుంటె-కయ్యేందుకు వదలతా నమ్మగోరూ. ఇంతకి నాకు తినే పేస్తం లేదు. అయ్యగారు చేస్తె కనిపెట్టుకొని వస్తామని అశ-"

'యీ అయ్యగారివద్ద తప్ప కూలి మరోచోట దొరకనట్టుంది గదరా-'

'దొరకేక్కమమ్మగోరూ, దొరకద్ది. కాని కనిపెట్టుకొని వస్తామని - యిప్పుడు నడమంత్రాన యే అయ్యగారిదగ్గరకు పోతే సేద్యానికి తీసుకొంటారు.'

మాధవయ్యకు సొంతసేద్యం పెట్టి తీరాలనే వుబలాటం జాస్తయింది. దొరికిన యీ సదవకాశం జారవిడవకూడదనే దృఢ నిశ్చయంతో—

'సరేలే - పోలాయ్ - నేనే సేద్యం చేస్తాను. నీవుమాత్రం పనికి వస్తూవుండు — ఏదో యింత ముట్టచెపుతాలే.'

'తమరిదగ్గర నాకా అనుమానం లేదు లెండి-'

'నీకు యిప్పటిదాకా అయిన సాగుబడి కర్చులు వక పెద్దమనిషి చెప్పిన ప్రకారం తీసుకపో-'

'యిప్పుడు దానికి తొందరేమిలెండి — నారేత కాంగానే తీసకపోతాను.'

'మళ్ళీ యింకోసారి చెపుతున్నా. నీకేమాత్రం నారేత వేయించుకొనే వీలున్నా - వేయించుకో - పోనీ రెండు రోజులు నిదానంగా అయినా చూడు.'

'ఇంకేం దొరకతయిలెండి. ఆశ వొదులుకున్నాను. దేనికైనా తినే అదుష్టం వుండాలండి. మాబోటోళ్లకు ఆరాత లేదు-'


## నారసింహ లేహ్యము




బంగారు చేర్చబడినది. మేహము, నికొక్క, నిస్సత్తువ, శుక్ల నష్టమును హరించి బలమును, కాంతిని, వీర్యవృద్ధిని కలిగించు వరప్రసాదము—

20 తు॥ డబ్బి రు. 3-4-0 పోస్టేజి 12 అ.
పి. సి. వి. & కంపెని. "ఆయుర్వేదసమాజం"
పెరిదేపి- నెల్లూరు జిల్లా.




విజయవాడ బ్రాంచి: 16/46, నాగేశ్వరరావు [illegible]తులురోడ్డు, సత్యనారాయణపురము
మా అపూర్వమైన ఔషధముల జాబితాలకు వ్రాయండి.

# ★ సొంత సేద్యం ★

'సరే నీ యిష్టం - యిదుగో పొగాకు కాడ—'

పోలాయి వినయంగా పొగాకు కాడ కోసం దోసిలిపట్టి - అందుకొని వెళ్లిపోయాడు. వాడటు వెళ్ళగానే తొలికమ్మ భర్తతో -

'ఏమిటండి — సాగుబడికి వడ్లెక్కడ తెస్తారు.'

'ఎట్లగో చూస్తాంలేవే - అయితే చేను బీడుపెట్టుకొంటావా—'

'పోనీ యింకెవడికైనా చూడండి—'

'నీకెందుకుండవే - ఎరువు తోలి - దున్ని - నారేతకు సిద్ధంచేసిన చేను ఎవరికో యిమ్మంటావ్.'

'దాని కేదో కట్టియ్యవద్దూ.'

'కట్టిచ్చినా - దానికా గడ్డిపోచ అమ్ముకుంటే ముజరావస్తుంది.'

'సరే—మీకే తెలుస్తుందిగా—'

'తెలియాలనేగా—యిదిగో యీ పొగాకు పట్ట తీసుకపో—' అంటూ మాధవయ్య లేచి వుమ్మివేయటానికి అనుకూలంగా వుండేందుకు వరండా గుంజ కానుకొని కూర్చున్నాడు, గుప్పుగుప్పున పొగవదులుతూ — నారేతకు కలుపు తీతకు షుమారు ఎన్ని వడ్లు కావలసి వుంటవో లెఖ్ఖవేసుకోసాగాడు.

మాధవయ్య సొంత సేద్యం పెట్టాడు. నారేత వేయించాడు. పోలాయి కూడా దగ్గరుండి నారేత వేయించి - తన మాట నిలుపుకొన్నాడు. ఎరువుపోసులకు —దున్నటానికి - యితర కూలీలకు యెనభై రూపాయలు యిచ్చుకోవలసివచ్చింది మాధవయ్య. పోలాయి ఆడబ్బుతో కొన్ని చిల్లర బాకీలుతీర్చి - పెళ్ళానికి మరీ యిబ్బందిగావుంటె ఒక చీరకొన్నాడు. ఇంకా కొంచెము డబ్బు మిగలగా దానితో నాలుగురోజులు ఎక్కువ నిషా తగ్గకుండా తాగేశాడు. ఆ నాలుగురోజులు ప్రొద్దటు వాటాలగానే వూరికి వుత్తరంగా వుండే చింతతోపుగుండా పోయి బాగా చీకటిపడ్డ తర్వాతగాని వచ్చేవాడు కాదట. వచ్చేప్పుడు తూలుతూ తనలో తాను గొణుక్కుంటూ వచ్చేవాడట - యీ విషయం మాధవయ్యకు తెలిసి నాలుగు చీవాట్లేశాడు కాని - వాడు నవ్వి వూరుకున్నాడు.

వెనుకచిక్కు హస్తకార్తెలో నారు వేసినా వారం రోజుల్లో పైరు బాగా పచ్చబడి - గంట చీలసాగింది. కలుపు తీత ప్రారంభమయింది. పోలాయి వాడిభార్య మాలక్ష్మి మాధవయ్య చేలో కలుపులకు పోతున్నారు. చెరో ముంతెడు కూలిదొరుకుతున్నై. తిండికిబ్బందిలేకుండా హాయిగా జరిగిపోతూవుంది. ముసల్ది చావటంతో వాడి కుటుంబము కూడా పరిమితమయింది; నాలుగేళ్ళకొడుకు, రెండేళ్ళ కూతురు.

ప్రతిరోజూ పొలానికి పోయిరావటం - నీళ్ళు మడవొచ్చినపుడు పోలాయిని తీసుకొనిపోతూ మాధవయ్య సేద్యపు పనుల్లో పూర్తిగా మునిగిపొయ్యాడు. కలుపుతీయటంతో వరి బాగా సర్దుకొని కదబడిపోయింది. మాధవయ్య చాలా వుత్సాహంగా వున్నాడు. అయితే నారేతకు కలుపుతీతకు తిండిగ్గా వుంచుకున్న ధాన్యం అయిపోయినై. కనీసం పందుము వడ్లన్నా కొనాల్సివుంది. మాధవయ్య ఎందరినో ఆశ్రయించాడుగాని అప్పు పుట్టలేదు. ఇంట్లో తొలికమ్మ పెట్టేనస భరించటం మరీ దుస్సహమై పోయిందతనికి. ఒకసారి కోపంతో చెయ్యిచేసుకోబోయి - పిల్లలుండటం జూసి వూరుకున్నాడు. ఆ[illegible]కి వడ్లు అమ్మే గురవయ్యే మాధవయ్యను జూసి జాలిపడ్డాడు. "మాధవయ్యా! సొంత సేద్యం మనకు


## రెక్సోనాయొక్క ధర తిరిగి తగ్గింపబడినది!

రెక్సోనాసబ్బునుతయారుచేయువారు రెక్సోనాయొక్క ధర ఇంక తగ్గింపబడినదని తెలుపుటకు సంతసించుచున్నారు. ఇప్పుడు మీరు ఒక రెక్సోనా బిళ్లకు ఐదు అణాల ఆరు పైసలు మాత్రమే ఇస్తారు. (స్థానిక సుంకములేవైనా యున్నచో ఈ ధరతో జేర్చుకొనవలెను). దాని రకములో ఏమియు మార్పులేదు.




'కేడిల్'తో గూడిన సబ్బు ఇది ఒక్కటే

ఐదు అణాల ఆరు పైసలకే ఇప్పుడు దొరకును

(స్థానిక సుంకములేవైనాయున్నచో దీనితో జేర్చుకొనవలెను)

RP. 108-X28 TL రెక్సోనా ప్రొప్రయిటరీ లిమిటెడ్‌వారికై ఇండియాలో తయారుచేయబడినది

గిట్టుబాటు కాదు. పెద్ద కమతాల్లో— సాగుబడి కర్చులు తగ్గి గిట్టుబాటవుద్ది. కొద్దిగా వుండేవాళ్లు వోళ్ళొంచి కష్టం చేస్తే తప్ప కూలీలను పెట్టిచేయిస్తే పండి నొద్దు ఆ కూలీలకే చాలవు.' అంటూ సాను భూతి చూపాడు.

'సరే-ఏదో జరిగిపోయింది.' గురవయ్య చెప్పింది వొప్పుకున్నట్లు మాట్లాడాడు మాధవయ్య.

'ప్రానోటు వ్రాసిచ్చి కొల్చుకపో—' మాధవయ్యకు కొండెక్కినంత పనయింది. అప్పుడే ప్రానోటు గీకిపారేసి ధాన్యం



# ఈ ఉపఖండమందంతట ప్రతి నలుగురిలో ఒకరు మలేరియా జ్వరపీడితుడైయుండును

ఒకక్షణ మాలోచించిన, సంఖ్యారూపముగా ప్రతి సంవత్సరము పది కోట్లమంది మలేరియాతో బాధపడుచున్నారని తెలగలదు.

పొరబడకండని హెచ్చరిక—మలేరియా విస్తృతపజేయుఘోరమైన బాధ్యము. ఆరోగ్యమును, బలమును ధ్వంసము చేయును. వైజ్ఞాని కోద్రేకముల మందపరచును.

'పాలుడ్రిన్' లోగల మలేరియా నిరోధించు సుగుణములను నేడే పొందమని మేమింత నొక్కి చెప్పెద మందులకే. 'పాలుడ్రిన్' యొక్క నిరపాయకరత, సులభసేవణ వాడుటకెంతో అర్హమైనది. విన్ను నీవు మలేరియా బారినుండి కాపాడుకొనుటకు వారమున కొక మాత్ర ఒక అణా ఖర్చుతో సేవించిన చాలును. సేవించు విధానము దిగువన తెలుపబడియున్నది.

మలేరియా రోగకారణమైన దోమ ఒక కాటుతో మలేరియా క్రిములను నీ రక్తములో ప్రవేశపెట్టును. యెప్పుడును యేటవాలుగా మూగు ఆ దోమను నీవు సులభముగా గుర్తింపగలవు. వీటి అభివృద్ధి కాధారమైన నీటి నిలువలు ఇండ్ల పరిసరాలలో వుంచకుండిన మలేరియా బారి నుండి తప్పుకోగలరు. నిదురించునపుడు దోమతెరను వాడుడు. దోమలను చంపుటకు 'గమెక్సెన్' క్రిమి కీటక సంహారిణిని మీ గృహములయందు చల్లియుంచుడు.



## యీ అపాయకర చిహ్నముల గమనింపుడు:

మొదట చలితో వణకింపును, జ్వరము తగిలి చెమటలు పోయును. దేహమంతట నొప్పులు, తీపులు పుట్టును. యీ సూచనలను అశ్రద్ధ చేయక తక్షణమే వైద్య సలహా తీసుకొనుము. అప్పుడు నీకు మలేరియా సోకయున్న 'పాలుడ్రిన్' సేవించిన కొద్ది రోజులలో నయమగు ననియు, యికముందు రాకుండుటకు, అది ఎట్లు తోడ్పడ గలదో కూడ వైద్యుడు నీకు తెలియ పరచును. స్వచ్ఛమైన 'పాలుడ్రిన్' పుల్లిపొర కాగితములలో ఆరోగ్య విధానముగా సీలుచేయబడినవే దొరుకును. మాత్ర ఒకటి ఒకణా మాత్రమే.

# 'పాలుడ్రిన్'

## మలేరియాను తరిమివేయును

సేవించు విధానము

చికిత్సకొరకు: వయసునుగలవారు, 12 యేండ్లకు మించినవారు ఒక మాత్ర వాడవలెను.
6 మండి 12 సంవత్సరములలోగల పిల్లలకు అర్ధ మాత్ర.
6 సంవత్సరముల వయస్సు మించని పిల్లలకు పావుమాత్ర చొప్పున ప్రతి దినము జ్వరము తగ్గువరకు యివ్వవలెను.

రక్షణార్థం: మోతాదు పై కనుపరిచినట్లే కాని వారమునకొకమారు నిర్ణీతమైన దినముననే సేవించుచుండవలెను.

'పాలుడ్రిన్'ను భోజనానంతరం సేవించి జలమునైనను పాలనైనను ధారాళముగా త్రాగవలెననునది జ్ఞాపకముంచుకొనవలెను.

ICI




ఇంపీరియల్ కెమికల్ ఇండస్ట్రీస్ (ఇండియా) లిమిటెడ్



# ★ సొంత సేద్యం ★

యింటికి చేర్చాడు. అప్పు బాపతు కౌలటం చేత అప్పుడు వుంటే ధరకన్న యిరవై రూపాయలు నెత్తినపడ్డవి మాధవయ్యకు. అయినా ఉగాదివరకు భోజనానికి ఇబ్బంది పడకుండా సరిపోతవి అనుకొని కొంచెం స్థిమితె పడ్డాడు. కాని అతని కా స్థిమితం అంతలోనే పోయింది. చెరువులో నీళ్లు అయిపోయినవని జాగ్రతగా పెట్టు కొంటే వకతడి పారుతవని చెప్పుకో సాగారు. మాధవయ్య పోలాయిని వెంట తీసుకొని చేలోకివెళ్లాడు. పైరు గనిమలపై కెదిగి గాలికి వూగుతూ కన్నులపండుగ్గా వుంది. సాగుబడికౌలువలన్ని యింకిపోయి వున్నై. కయ్యల్లో కూడా మిట్టలమీద తడి లేదు. పోలాయి ఎగువకౌలవ దగ్గరికి పోయి వచ్చి మాధవయ్యతో—'మీరిక వెళ్లండి - జాముపొద్దు పోతేగాని మడవ కిందకి రాదట. నే సెట్లో తంటాలు పడతాను.' అన్నాడు

'నీవు తిండి—'

'వక్క పూటకు మరేం వర్వాలేదు లెండి. యిక్కడ కనిపెట్టుకొని వుండక పోతే-వొడ్డు తెగంగా నే-గద్దలు తన్నుకు న్నట్టు తన్నుకపోతారు. పొద్దు నిన్ని సద్ది గంజి వుంచమని అమ్మగారితో చెప్పండి.'

పోలాయ్ ఆ రాత్రంతా పొలంలోనే వున్నాడు. కాని చేనుకు నీళ్లు పారలేదు. కరకర పొద్దు పొడిచేప్పటికి వొడ్డు తెగ గొట్టి నీటిని కిందకి వొదిలాడు. కాని అక్కడేవున్న గరటయ్య సేద్యగాళ్లు నీటిని వేరే కౌలవలకి మళ్లించారు. పోలాయ్ పార తీసుకొని గగ్గోలుచేస్తూ వొడ్డు దోయ బోయాడు. కాని వక్కడు - గరటయ్య గారి నలుగురుసేద్యగాళ్లు పోలాయిని పైటికి యీడ్చేశారు. కోపంతో మండి పోయి - చేసేదేమీ లేక వాళ్ళను నానా కూతలు కూయసాగాడు పోలాయ్. గర టయ్య మనుషులు కూడా వోపికున్నంత వరకు తిట్టి తర్వాత పోలాయిని దేహశుద్ధి చేసి వదిలిపెట్టారు.

మాధవయ్య పోలాయ్ స్థితికి చాలా నొచ్చుకున్నాడు. వంటినిండా బురద - తలపైన బొప్పి - వెన్నంటిన డొక్కతో వచ్చి వాడు తనకు జరిగిన పరాభవమంతా ఏకరువు పెట్టాడు.

'ఎగువ కౌలవకి పారింతర్వాత మనకి రావాలశిన మడవని తన్నిలాక్కుపోయా రండి'

'ఎవరూ—'

'గరటయ్యగారి మనుషులు—'

'గరటయ్య లేడూ—'

'ఎందుకూ- మెల్లిగా సేద్యగాళ్ల చెవుల్లో వూది పంపతాడు. తర్వాత ఏదో జరిగిపో యింది; పొరబాటని అంటాడు - బాగ్య ముంది-ఎందుకు. పొడు బుద్ధి'

'అయితే మనకు నీళ్ళు?—'

'వక కయ్యేమొ నాశనంగా పోయిందని -దానికి పారిశే యిస్తామంటారు.'

'వాళ్ల మాటలు నిజమేనా —'

'అందుకే నేను దబ్బున లగెత్తాల. దోసెడు సద్దినీళ్ళు పోస్తే కడుపులో ఎర్రి మంట పుడతంది.'

'దొడ్లోకి పోయి సద్దినీళ్ళు తాగు— నేనూ వస్తా పోదాం.'


పోలాయ్ దొడ్లోకి వెళ్లగానే మాధ వయ్య చుట్టముట్టించి వాడినిగురించి ఆలో చించసాగాడు.

'వీడేం మనిషి - చేసే చేను పెరుక్కొ న్నాను. ఎంత బాధపడ్డాడో పైకిమాత్రం ఏమీ అనలేదు. వాడబ్బది పోయినట్టు కూలీలకోసం తిరిగి - వాళ్ళ వెనకుండి అది లిస్తూ - నారేయించాడు. నీళ్ల మడవకోసం తిండి లేకుండా రాత్రంతా జాగరణ చేశాడు. వక్కడు నలుగురి నెదిరించి తన్నులు తిన్నాడు. చేసే పొలం లాక్కొ న్నానే అని కొంచెం కూడా ద్వేషం లేదు. పైగా యింత విశ్వాసంతో చాకిరి చేయటం - వాణ్ణేమనుకోవాలి-' చుట్టపొగ పీల్చి వదులుతూ పచారుచేయసాగాడు—




మీ బిడ్డ మామూలుగా భుజించనిచో


మందంగా వుండి, పొట్ట ఉబ్బివున్నచో. బహుశా కడుపులో బల్ల (లివర్) పెరుగు తుండవచ్చు. యీ లివర్ వ్యాధి సాధా రణముగా 3 సంవత్సరాలలోపు పిల్లలకు వచ్చుట సహజము.



జమ్మివారి

# లివర్‌క్యూర్

లివర్ & స్ప్లీన్ వ్యాధుల చికిత్సకు, నివారణకు.




ఇప్పుడు మాత్రల రూపంలో లభిస్తున్నది.

JVZ-476

జమ్మి వెంకటరమణయ్య అండ్ సన్స్
'జమ్మి బిల్డింగ్స్', మైలాపూర్, మద్రాసు.
శాఖ: వేరుగంటివారి వీధి, విజయనగరం సిటీ.
మరియు ఇతర స్థలములలో.



ఉబ్బసము నుండి విముక్తి పొందుడు

# MULTIMIX

మల్టిమిక్స యీ డ్బును, దగ్గును నివారించి, శ్వాసను క్రమపరచును.




THE INDO FRENCH PHARMACEUTICAL CO.
MADRAS.




"ప్రియుని తలపులు"

చిత్రకారుడు :
శ్రీ ఆర్. వెంకటరావు.

కళ్లతో కోపంతో వచ్చి గోడక్రింద నీడలో కూలబడ్డాడు. 'ఏం రా-పోలాయ్- ఏం సంగతి-'

'రెండురోజులనుంచి పొయిరాజేస్తే వట్టు-పిల్లకాయల గోడు చూడలేక యిటొచ్చాను-'

'వాన కురిసీ - మనం కోలుకునేదుందా- ఇప్పుడే యీ విధంగా వుందే.'

'ఈలోపలనే మాబోటి వాళ్లు చచ్చేట్టుంది. ఎందుకండి మారాజులు - యిటువంటి యేళ్లల్లో ఆదుకోకపోతే-'

'కరువొస్తుందనే భయంతో - ఎవరూ గింజ బైటపెట్టడంలేదు'

'వానకురవకపోతే మేము చావాల్సిందేనా-ఏదో కాస్త యిప్పించకపోతే'

'నాదగ్గరెక్కడివిరా - నీకు తెలియదటరా పోలాయ్-ఎన్నని యిచ్చేది మొన్న నాలుగు ముంతలు పట్టుకపోయావా-'

'మొన్నెప్పుడు-'

'అదే లేరా - వారం రోజులయింది.'

'వారం రోజులప్పుడు యిస్తే-యిప్పుడు చచ్చేది తప్పించండి-'

'నేనూ వుండినోణ్ణికాదు - యింతకు ముందు యిరసోళ్లు బాకీ - మొన్న నాలుగు ముంతలూ-'

'తమురిని కనిపెట్టుకొని వుండినోణ్ణి - ఈకష్టకాలంలో ఆదుకోకపోతే - మేం బతికేదెట్లా - మాశూళ్లో పెట్టే వాటిలో తగ్గించుకోండి'

ఏదో రెండు ముంతలన్నా యిచ్చి పంపదామా అనుకున్నాడు మాధవయ్య. ఇంతలో అతనికి తాను మెత్తపడుతున్నట్లు అనుమానమేసింది. అది మహా ప్రమాదమని గుర్తించి తన వూహాలను మరో దిక్కుకు మరలించాడు. తన స్థితి యేమిటి- వాన కురుస్తుందా - కురవకపోతే ? అతని గుండెల్లో బండపడ్డది. నిరాశానిస్పృహలతో అతని హృదయం బరువెక్కింది. చుట్టనోట్లోనుంచి తీసి - 'ఇక్కడుంటె పెరొచ్చురా - పెట్టుబడిలో తగ్గించుకోనా - ఇంతకీ లేని యేడ్పు" అన్నాడు.

'అంతమట్టుకు నిన్న మావాడంతా గరటయ్య యింటికి పోతుంటే మామూలచ్చిమి కూడా పోయిందంట. దాన్ని చూసి - ఏమే - నీమొగుడికి మేం వకలెక్కాపక్కా లేదే, ఏం బుట్టతీసుకొచ్చావని అడిగాడంట గరటయ్య. యిది పలకలేదంట- 'అయినా' నీ మొహం చూసి యిస్తుండా'నని నాలుగు ముంతలు గంపలో పోయించి పంపాడంట. ఇటువంటి కష్టకాలంలో ఆదుకోటానికి కాకపోతే ఎందుకు తమురిని కనిపెట్టుకొని వుండటం -' పోలాయి నిష్ఠూరంగా అన్నాడు.

'నాకంత శక్తిలేదురా పోలాయ్ - నిన్ను మేపాలంటె - నేను మొదట ఎత్తు పడతాను' - మాధవయ్య గోడవైపుకి ముఖం మళ్ళించి అన్నాడు.

"అయితే పొమ్మంటారా-' పోలాయి లేచి నిలబడ్డాడు.

'ఇన్నిసార్లు చెప్పాలటరా-'

పోలాయి కడపదిగి వీధికి మరలిందాకా మాధవయ్య చుట్టపొగ గుప్పుగుప్పున వదులుతూ - తన మనసు రాయి జేసుకొనే ప్రయత్నంలో మునిగిపోయ్యాడు. ★